# కళ్లెపరుప్ర

చందుసోంబాబు

సువర్ణ నాతోపాటే పని చేస్తోంది. కానీ నాకు పెద్దగా పరిచయం లేదు. కానీ ఆమె నేను ఎక్కే బస్టాపులోనే బస్సు ఎక్కి సెక్రటేరియట్ దగ్గర దిగుతుంది.

సువర్ణ అందగత్తెం కాబితాలోకే వస్తుంది. ఆమె వుంగరాలు తిరిగిన జుత్తన్నా, పిల్లికళ్లన్నా, నాకు చాలా ఇష్టం. ఆమెని రెప్పవేయకుండా చూడాలనిపిస్తుంది నాకు.

సువర్ణ ఆఫీసులో వున్నంతవరకూ ఆమె పనేదో ఆమె చేసుకుపోతుంది. ఎవరితోనూ కల వదు కనీసం కాంటీన్‌కి కూడా పోగా నేను చూడ లేదు. అటెండర్ చేతనే కాఫీ సెక్షన్‌కి తెప్పించు కొని తాగుతుంది.

సువర్ణ నడుస్తుంటే మత్తగజం నడుస్తున్నట్టుగా గ్రేస్‌గా వుంటుంది. పోషణ ఏం చేస్తున్నదో కానీ నిగనిగలాడే ఆమె శరీరాన్ని చూడగానే అలా ఓసారి కనీసం చిటికన వేలితోనన్నా ముట్టుకోవాలనిపిస్తుంది. ఆరేళ్లుగా పనిచేస్తోంది. వయసు పాతికలోపే, కానీ పెళ్ళికాలేదు. ఆఫీసుకు రావడానికి ఆమె తీసుకున్న అలంకారాల శ్రద్ధని పరిశీలిస్తే కనీసం ఓ గంట గంటన్నర కాలం పట్టితీరుతుందని తేలిగ్గా గ్రహించవచ్చు.

సువర్ణతో మాటలు కలపాలని అప్పుడప్పుడు వాళ్ల సెక్షన్‌కి వెళ్ళి వనమాలితో మాట్లాడి వచ్చేస్తుంటాను.

నాకు సువర్ణపైన ఈ మధ్య మోజువానీ ఎక్కువైపోతోంది దీనికి రెండు కారణాలున్నాయి పాతికేళ్లు నిండినా ఆడదాని మోహం తెలీని నా బ్రహ్మచారి జీవితం ఒకటి. రెండోది సువర్ణ మంచిది కాదన్న మంచి వార్త.

సువర్ణకి ఓ అసిస్టెంట్ సెక్రటరీతో సంబంధమున్నదన్న పుకారు ఆఫీసులో వుంది. పెళ్లికాని ఆడది పెళ్లయిన మరో మగాడితోనో, బాసుతోనో కల్చరల్ ప్రోగ్రామ్స్‌కి వెళుతున్నదంటే అలాంటి అవకాశం కోసం అలాంటి బ్రహ్మచారి వెధవ ఆశపడ్డంలో తప్పులేదనే నా అభిప్రాయం.

సువర్ణతో సత్సంబంధాలు గల అసిస్టెంట్ సెక్రటరీ బాబ్జీరావుని చూసినప్పుడల్లా నా మనసు మూలుగుతూ వుంటుంది. వాడి అదృష్టానికి చేతులెత్తి నమస్కరించక తప్పడం లేదు.

సువర్ణ సాధారణంగా నెలలో పదిరోజులైనా ఆఫీసుకు రాదు. ఆ సమయంలో ఆమె క్యాంపులో వుంటుందని మరికొందరంటారు. లేకపోతే ఆమె కట్టే చీరల ఖరీదులని అంచనా వేస్తే ఆమె రేటు నాలాంటివాడి అందుబాటులో వుండదని తేలికగానే వూహించుకోవచ్చు. కానీ మనసులో క్షణక్షణానికి పెచ్చరిగిపోతున్న కోరికనెలా చంపుకోను.

ఈరోజు ఎలాగైనాసరే సువర్ణతో మాట్లాడాలని నిశ్చయించుకొన్నాను. ఆఫీసులో మాట్లాడం ఎలానూ కుదరదు. ఒకవేళ నా మనసులోని

స్కూటరు వెళ్ళిపోతోంది, నాకు తల తిరుగుతోంది. ఏడుపొస్తోంది చేతిలో మిఠాయి వుండని గద్ద తన్నుకు పోయినట్టు తన్నుకుపోయాడు దుర్మార్గుడు. కలలుకన్న క్షణాలని సర్వనాశనం చేసిన బాబ్జీని చంపాలనుంది.

కోరికని చెబితే ఆమె కోపంతో నన్ను అల్లరిపెట్టే అవకాశం వుంది. అంచేత అదేదో బయటే తేల్చేసుకోవాలని నిశ్చయించుకొన్నాను.

ఎప్పుడూలేంది ఈ రోజు కాస్త శ్రద్ధగా డ్రెస్ చేసుకొన్నాను. మొఖానికి లిక్విడ్ మేకప్ సొల్యూషన్ రాసి పైన సాండల్‌వుడ్ పౌడరు రాసుకొని బస్టాపు చేరుకొన్నాను. బస్టాపు కాస్తంత పలచగానే వుంది.

ధైర్యంగా నడిచాను. సువర్ణ అప్పటికే అక్కడ నిలబడి బస్సుకోసం ఎదురు చూస్తోంది. ఆమె నాకేసి చూస్తుందేమోనని ఆశగా ఎదురు చూశాను. ఆకాశంలోకి పరీక్షగా చూస్తోంది సువర్ణ

అంత దీక్షగా ఆమె ఏం చూస్తున్నదా అని నేనూ పరీక్షగా ఆకాశంకేసి చూశాను. ఆకాశంలో అక్కడక్కడా మేఘాలు తప్ప నాకేం కనబడ లేదు ఒక్కసారి నా దృష్టిని ఆమెపైన ప్రసరించి చూసేను.

కుందనాల బొమ్మలావున్న సువర్ణని చూస్తే అమాంతం ఆమెని కౌగిలిలోకి తీసుకోవాలనిపించింది. కానీ నాకన్ని గట్స్‌లేవు స్వతహాగానేను మెతక మనిషిని.

సువర్ణ తలతిప్పి నాకేసి చూసింది. మొహపరిచయం నవ్వుని విసిరి తిరిగి బస్సుకోసం ఎదురుచూడ్డం మొదలుపెట్టింది. నాలుగు బస్సులు ఆగకుండా ఒకదాని వెనక ఒకటి వెళ్ళిపోయినయి.

అస్సలా స్టేజీలో బస్సు ఆగకపోతే బావుండనిపిస్తోంది.

ఆమె పక్కగా జరిగాను. కొంచెం కాళ్ళలో వణుకు ఓ ఆడదాన్ని పట్టుకుని నీ కంపెనీ కావాలి' అని అడగడానికి ఎన్ని దమ్ములు కావాలి?

మెల్లగా అన్నాను.

"బస్సులు ఆగేలా లేవు ఆటోలో వెళితే?"

ఆ మాటలు ఎలా అనగలిగానో నాకే తెలీదు. సువర్ణ నాకేసి చూసింది. ఓసారి కళ్ళు చిట్లించి చూసి, అటు తర్వాత నవ్వేసి

"దండగెందుకు, మరో అయిదు నిముషాలు పోతే అవే వస్తాయి" అంది.

రెస్పాన్స్ ప్రోత్సాహకరంగానేవుంది దానితో కాస్త తెగింపుగా అన్నాను.

"నాకు ఆఫీసుకు రావాలనిలేదు."

"మానేయండి."

ఆ మాటలకి అనవసరంగా నవ్వి

"ఏదన్నా మార్నింగ్‌షోకి వెళితే?" అన్నాను.

"వెళ్ళండి" అంది వస్తున్న నవ్వుని దాచుకోడానికి ప్రయత్నిస్తూ సువర్ణ.

"మీరు కంపెనీ ఇవ్వకూడదూ!"



సువర్ణ నాకేసి ఎగాదిగా చూసింది. మెల్లగా అడిగింది.

"పర్సులో డబ్బెంత వుంది?"

నాకు ఎక్కడం చాతకాని చెట్టుని అమాంతంగా సునాయాసంగా ఎక్కినంత సంతోషం కలిగింది.

"వంద రూపాయలున్నాయి" అన్నాను.

"వంద?" ఆమె గొంతు ఆసంతృప్తిగా ధ్వనించింది. అది నా మొహానికి రాసుకునే పౌడరు ఖర్చుకి కూడా చాలదన్న భావన స్పష్టమవుతోంది.

"నాకు మార్నింగ్ షోలకి, పార్కులకి, హోటళ్ళకి వచ్చే అలవాటులేదు. సారీ" అంది మొహం పక్కకి తిప్పుతుంటూ.

నాకు తల కొట్టేసినట్టయింది. నన్నో బికారిగానూ, బేవర్సుగాడిలానూ ఆమె అనుకుంటున్నట్టుగా ఫీల్ అయ్యాను.

గొంతు పెగుల్చుకుని అన్నాను.

"మీతో మాట్లాడాలనీ, మీ కంపెనీ కావాలనీ ఎన్నాళ్ళనుంచో అనుకుంటున్నాను."

"దానికి పెద్ద శ్రమ పడకండి. అయిదొందలు పట్టండి. చక్కగా కల్చరల్ ప్రోగ్రాం పెట్టుకోండి. అదీ 'డే' టైం మరచిపోకండి" అని అప్పుడేవచ్చి ఆగిన బస్సెక్కేసింది సువర్ణ.

నేను అయోమయంగా నిలబడిపోయాను. బస్సు వెళ్ళిపోయింది.

"అయిదొందలా!"

నా నెల జీతం ఎనిమిది వందలు. అయిదొందలు ఆమెకిచ్చి రెండు మూడు గంటల కంపెనీ కోసం నెలంతా నేను మాడిపోవాలా? కానీ సువర్ణ అందాన్ని పొందడానికి అయిదొందలు ఓ లెక్కా?' అనిపిస్తోంది. ఆ మాత్రం రేటు ఆమె

మేయిన్‌టెయిన్ చెయ్యకపోతే ప్రతిగాడిదా ఎగ బడదా?

ఏం చెయ్యాలి? ఆలోచనలతో బుర్ర వేడెక్కి పోతోంది. కానీ మరొకందుకు ఆనందంగానూ వుంది. తనపట్ల నాకు గల కోరిక ఎలాంటిదో ఆమెకి స్పష్టంగా తెలిసింది.

అయిదొందలు సంపాదించడం ఎలా? ఆఫీసు పని చేయ బుద్ధి కావడంలేదు. ఎవరిదగ్గరన్నా అప్పన్నా తీసుకోవాలి! కానీ ఇచ్చేదెవరు? నరసరాజుని అడిగాను.

"ఇప్పిస్తాను. కానీ నూటికి పది రూపాయలు వడ్డీ"

"పదిరూపాయలా, అంటే నెలకి యాభై రూపాయలు" నోరెళ్ళబెట్టాను.

"అసలంత డబ్బు ఎందుకు?" అడిగాడు నరసరాజు.

ఏం చెప్పాలో వెంటనే తోచలేదు.

"మా నానమ్మకి సుస్తీగా వుంది."

"నానమ్మగారికి సుస్తీనా?"

"అవును ఆవిడ ఫామిలీ ప్లానింగ్ ఆపరేషన్‌కి..." నాలిక్కొరుచుకున్నాను.

"అబద్ధం చెప్పినా అతికేలా వుండాలి బ్రదర్ దీనికంటే ఓకో సులభమైన పద్ధతి చెబుతాను. అమలు పరిచెయ్" అన్నాడు నరసరాజు.

"ఏమిటి?" అడిగాను.

"జి పి.యఫ్ ఎడ్వాన్స్ పెట్టు"

"గుడ్ అయిడియా! నాకింతవరకూ తట్టలేదు. థాంక్యూ బ్రదర్" అన్నాను.

మా నానమ్మ నా మీదనే ఆధారపడివున్న కారణంగా ఆమె పేరుతో తీసుకుంటున్న కారణంగా వైద్య సౌకర్యం కోసం అంటూ ఎనిమిది వందలకి అడ్వాన్స్‌కి అప్లై చేశాను అది సాంక్షన్ చేసే సెక్షన్ ఆఫీసర్ దగ్గరకి నాలుగు సార్లెళ్ళి బతిమలాడి ప్రొసీడింగ్స్ అర్డర్ సంపాదించాను. బిల్స్ సెక్షన్‌లో అసిస్టెంట్‌కి హరికథ చెప్పి బిల్లు వేయించి పి.ఏ ఓ. ఆఫీసుకి రెండో రోజు సబ్‌మిట్ చేయించి వూపిరి తీసుకున్నాను.

ఆ రోజు సాయంత్రం ఆఫీసు అయినాక బయట కొస్తుంటె సువర్ణ కనిపించింది నన్ను చూసి అదోలా నవ్వింది. నా పక్కన ఎవరూ లేరు. నా పక్కగా నడుస్తూ వచ్చి సువర్ణ మెల్లగా చెప్పింది

"రేపు పదహారో తారీఖున విశాఖపట్నం వెళుతున్నాను. మళ్ళీ ముప్ఫై తారీఖువరకూ రాను. మీరు ప్రోగ్రాం పెట్టుకోదలిస్తే పదిహేనున పెట్టుకోండి ఆ రోజు మీ కోసం సెలవు పెడతానన్న మాట"

"అలాగే" అన్నాను.

"నేను చెప్పిన డబ్బు 14 న ఆఫీసులో అడ్వాన్స్‌గా ఇచ్చేయాలి 15 గుర్తు పెట్టుకో. అదీ డేట్ టైం" వెళ్ళిపోయింది సువర్ణ.

నా ఆనందానికి అవధులు లేవు. కానీ పధ్నాలుగో తారీఖు ఎన్నాళ్ళోలేదు ఈ రోజు 12 అంటే మధ్య ఒకేరోజు. పి ఏ ఓ లో బిల్ పాసవ్వాలి. పి.ఏ.ఓ సంతకం కావాలి. బిల్ చెక్ సెక్షన్‌కి పోవాలి. ఇదంతా ఒక్క రోజులో అవుతుందా? తీరా చెక్కు వచ్చేక కాష్ కావాలి! కాష్ చేతి కొస్తుందా?

నాకు కాళ్ళ కింద భూమి కదిలినట్లయింది. నా చేతిలో వున్న సున్నుండ ఎవరో తన్నుకు పోతున్న ఫీలింగ్.

అంతే! ఆ రాత్రికి రాత్రి పి ఏ ఓ ఆఫీసులో ఆడిటర్ దగ్గరికి పరుగెత్తాను. వాడికి రెండు బీర్లు తాగించి గెడ్డం పట్టుకుని బతిమాలాను ఎలాగైనా మర్నాడు చెక్ వచ్చేలా చూడమని.

ఆడిటర్ డి రాజేశ్వరాచారి అభయం ఇచ్చాడు.

"ఈ బీరుసీసా సాక్షిగా రేపు సాయంత్రానికి మీకు చెక్ వస్తుంది ఓకే". అన్నాడు

"ఈ అభయం చాలు మహానుభావా, నిజంగా నా పాలిట మీరు దేవుడని". రాజేశ్వరాచారిని పొగిడి రాత్రి పన్నెండు గంటలకి అద్దె గదికి చేరుకున్నాను.

డబ్బు రెడీ అవుతోంది సువర్ణ నాతో రావడానికి రెడీగా వుంది ఇక ఆనందాన్ని అందుకోవడమే ఆలస్యం. నిద్ర పట్టడంలేదు మధ్య రెండ్రోజులు.

ఆలోచనలతో నిద్ర కరువైంది. కళ్ళు ఎర్రగా చింత నిప్పుల్లా తయారైనాయి.

రాజేశ్వరాచారి చెప్పినట్టుగా మర్నాడు సాయంత్రానికి చెక్ వచ్చేసింది. ఓ పి సెక్షన్ కెళ్ళి బతిమలాడి ఆ మర్నాడు సాయంత్రం సువర్ణకి కవర్లో పెట్టి అయిదొందలూ ఇచ్చేశాను.

సువర్ణ కవర్ అందుకొని సుతారంగా నవ్వి. "మీరు చాలా సిన్సియర్. కానీ ఓ మాట. ఈ విషయం ఆఫీసులో ఎవరికీతెలీకూడదు మిమ్మల్ని చాలా రోజులుగా గమనించడంచేత మంచివారన్న భావంతో ఒప్పుకొన్నాను" అంది.

"థాంక్స్"

"ఏర్పాట్లన్నీ మీవే రేపు బస్టాపులో కలుస్తాను" అంది సువర్ణ.

---

కట్టు —మల్లిక్




---



## ఫియర్

"స్టేజిఫియర్ పోవాలంటే ఎలాంటిపాత్రలు వేయాలి" అడిగాడు శంకర్. ఓంకార్‌ని.

"గుడ్డివాడి పాత్ర..." ఠక్కున చెప్పాడు ఓంకార్.

"ఏం? ఎందుకు?" అడిగాడు శంకర్.

"ప్రేక్షకులను చూసే అవసరం వుండదు గనక..." చెప్పాడు ఓంకార్.

-కె. వి. సత్యనారాయణమూర్తి (కొండసముద్రం)



## తెలివి

టైపిస్ట్ పోస్టుకోసం ఇంటర్వ్యూ జరుగుతోంది

సుమతి మేనేజర్ గదిలోకి వెళ్ళింది

"ఈ జాబ్‌కు మంచి తెలివిగల అమ్మాయి కావాలి, తెల్సా!" అన్నాడు మేనేజర్.

"తెల్సు కాబట్టే నాముందు వున్న ఓ పాతిక మందిని నెట్టుకుని మీ మరదలునని అటెండర్‌కి చెప్పి లోపలకొచ్చాను" అంది సుమతి

-కె. శారదాదేవి (మాలపల్లి)

నాకు ఏనుగెక్కినంత సంబరంగావుంది. నా చెవులని నేనేనమ్మ లేకుండా వున్నాను. వెధవ డబ్బుపోతే పోయింది. సువర్ణలాంటి అందాలరాశి పొందు కావాలంటే మాత్రం దొరుకుతుందా!

ఆ రాత్రి కూడా నిద్రలేదు. మర్నాడు ఉదయం ఆమె గదికి వచ్చేసరికి గదిని చాలా నీట్‌గా సర్ది వుంచాలి కొత్తిగా తోచడంలేదు నాకున్న సామానుని సాధ్యమైనంత నీట్‌గా సర్దాను గదిలో. పక్కమీదికి దుప్పట్లు ఇస్త్రీచేసి నవి అట్టే పెట్టాను

ఆలోచనల్లో కొట్టుకుపోతూ గదిలో వుండలేక సెకండ్ షో సినిమాకి బయలుదేరాను. సినిమా చూస్తున్నా సువర్ణని గురించిన ఆలోచనలే ఆ రాత్రిని బరువుగా భారంగా నెట్టేశాను. తెల్లారింది.

తొమ్మిదన్నరకే వెళ్ళి బస్‌స్టాప్‌లో నించున్నాను. బోర్‌గా వుంది కానీ ఎదురుచూడ్డంలో ఎంత ఆనందంవుందో నాకు తెలుస్తూనే వుంది. నా అడ్వంచర్‌ని తలుచుకొంటే నాకే ఆశ్చర్యంగా వుంది. నాకు చుట్టుపక్కల పరిసరాలు. వాతావరణం అంతా కొత్త కొత్తగా వుంది.

దూరంగా సువర్ణ నడిచిరావడం కనిపించింది. నా కళ్ళు బెదిరిపోయినయి. రతీదేవి భూమ్మీదకి నడిచి వచ్చినట్టు వస్తోంది.

నాపక్కగా వచ్చి నించుని

"పద" అంది

చుట్టూ ఓసారిచూసి రోడ్డుదాటి మోతీలాల్ బంగళా గల్లీలోకి నడిచాను. నాపక్కగా సువర్ణ వస్తోంది.

"అన్నమాట ప్రకారం వచ్చారు థాంక్స్" అన్నాను. సువర్ణ మనోహరంగా నవ్వింది నేను నవీన్ నగర్లో వుంటున్నాను. నాగది సెపరేట్‌గా వుంటుంది ఏ గొడవా జరగదు అంతా గప్‌చిప్‌గా జరిగిపోతుంది.

ఆసంగతే సువర్ణకి చెప్పాను. ఆమె నవ్వింది క్షణంలో ఎగిరి గదిలోపడాలనుంది. సువర్ణని అమాంతం నా బాహువుల్లో బంధించి ఉక్కిరి బిక్కిరి చేసేయ్యాలి.

అంతలో- ఏదో స్కూటర్ హారన్ వినబడి ఉలిక్కిపడి తలెత్తి చూశాను.

బాబ్జీరావు

నా గుండె ఆగిపోయినంతపనైంది

"సువర్ణా, కమాన్" పిలుస్తున్నాడు బాబ్జీరావు

సువర్ణ నాకేసి ఓసారి చూసింది. నేను నీళ్ళు నమిలి రెండడుగులు ముందుకేశాను.

"కమాన్ బసే" బాబ్జీరావు గొంతు.

సువర్ణ స్కూటర్ ఎక్కుతోంది.

నా గుండె ఆగిపోతోంది.

స్కూటరు వెళ్ళిపోతోంది, నాకు తల తిరుగుతోంది. ఏడుపొస్తోంది. చేతిలో మిఠాయి వుండని గదతన్నుకుపోయినట్టు తన్నుకుపోయాడు దుర్మార్గుడు. ఇన్ని రోజులుగా కలలుకన్న క్షణాలని సర్వనాశనం చేసిన ఆ బాబ్జీరావుగాడి పీకపిసికి చంపాలనుంది.

ఏడుపు మొహంతో ఆఫీసుకి చేరుకున్నాను ఆరోజు సువర్ణరాదని తెలుసు. కానీ బాబ్జీరావు గాడూ ఆఫీసుకిరాలేదు

సువర్ణకోసం పదిహేనురోజులు పిచ్చికుక్కలా ఎదురుచూశాను. చెప్పిన ప్రకారం మూడైన తారీఖున సువర్ణ ఆఫీసుకి వచ్చింది.


# రు. 40,000 విలువచేసే బహుమతులు గెలవండి
## ఏవన్ మిక్సర్-గ్రైండర్ క్విజ్ పోటీ



1వ బహుమతి టి.వి. లేదా రూ. 2,500/-నగదు.

2వ బహుమతి టేప్ రికార్డర్ లేదా రూ. 1000/-నగదు.

3వ బహుమతి 100 ఏవన్ బహు ఉపయోగకారి కిచెన్ మెషీన్‌కు 240/-ల తగ్గింపు రేటుపైన లేదా 2 బ్యాండ్ ట్రాన్సిస్టర్ రు. 165/-

ఇది అమ్మకాల ప్రోత్సాహక పథకం. భారత దేశమంతటా మా ఏవన్ మిక్సర్‌ని ప్రజాదరణ పొందేట్టు చేయడమే దీని ధ్యేయం.

ఈ క్రింది మూడు లైనులలో మేము పదకొండు నుంచి 19 వరకు అంకెలను ఎటునుంచి కూడినా మొత్తం నలభైఅయిదు వచ్చే విధంగా ఉపయోగించాము.

| | | |
|---|---|---|
| పన్నెండు | పదిహేడు | పదహారు |
| పంధొమ్మిది | పదిహేను | పదకొండు |
| పద్నాలుగు | పదమూడు | పద్దెనిమిది |

మీరు చేయవలసినది :-
అదే విధంగా మీరు పన్నెండు నుంచి ఇరవై వరకు అంకెలను మూడు లైనులలో, ఎటు వైపు నుంచి కూడినా సరిగ్గా నలభై ఎనిమిది వచ్చే విధంగా ఉపయోగించవచ్చును. ఒక అంకెను ఒకసారి మాత్రమే ఉపయోగించాలి.



SHAKTI TRADERS (TLG)
Post Box No. 1296, Delhi-6

నిబంధనలు, షరతులు : ఒక కుటుంబం నుంచి కేవలం ఒక ఎంట్రీ మాత్రమే అనుమతిస్తారు. తెల్ల కాగితం మీద లేదా పోస్ట్ కార్డు మీద కూడా వ్రాసి ఎంట్రీ పంపించవచ్చును. సరియైన సొల్యూషన్‌లకు బహుమతి యిస్తారు. ఫలితాలు నిర్ణయమైన వెంటనే విజేతలకు తెలియపరుస్తారు. యాజమాన్యం వారి నిర్ణయం తుది నిర్ణయం. మీ ఎంట్రీని 15 రోజుల్లోగా పంపించండి.

మీ చిరునామా ఇంగ్లీషులో లేదా హిందీలో మాత్రమే వ్రాయండి.

లంచ్ అవర్లో ఎవరూలేని సమయంలో ఆమె సీటు దగ్గరకి నడిచాను.

"హలో" అంది పలకరింపుగా.

"నా ప్రోగ్రాం ఎప్పుడు పెట్టుకోమంటారు?" అడిగాను.

నోసట్లు చిట్లించి చూసింది సువర్ణ.

"ఏ ప్రోగ్రాం"

"అదే కల్చరల్ ప్రోగ్రాం"

"శలేవారే. 15 తారీఖున మీకు ఎప్పాయింట్ మెంట్ ఇచ్చాను. మీరు ఉపయోగించుకోలేదు దానికి నేనేం చేయను?" అంది.

"అంటే ఆఫీసరుగాడువస్తే నేనేంచెయ్యను?"

"ఆయనకిచెప్పి నన్ను తీసుకెళ్తారనుకున్నాను. కానీ మీరు పారిపోయారు నా డైరీ ప్రకారం వేసొచ్చాను. సారీ" అంది.

"అయితే నా అయిదొందలు..." అన్నాను.

"ఏ అయిదొందలు? పిచ్చిగా మాట్లాడకు కాంట్రాక్టు తప్పకుండా నేనొచ్చాను. సమయాన్ని మీరు పాడుచేసుకుంటే నేనేం చెయ్యను" అంది.

నాకు వణుకు పుడుతోంది. ఏ ఆనందమూ తీరలేదు. కానీ నా జీవితంలో ఇరవై నెలలపాటు కటింగ్కి పోయే జి.పి.ఎఫ్ అడ్వాన్స్ గుర్తుకు వస్తోంది. ఆ అడ్వాన్స్కోసం నేను పడినపాట్లు గుర్తుకొస్తున్నాయి

"అయితే నా డబ్బివ్వరా?" అడిగాను ఉక్రోషంగా.

సువర్ణ నవ్వింది.

నాకు కోపం వస్తోంది కళ్ళు ఎర్రబడుతున్నాయి.

"మాడండి కృష్ణమూర్తిగారూ, మీతో ప్రోగ్రాం పెట్టుకోడానికి ఇప్పటికీ రడీగానే వున్నాను. అయిదొందలు ఏర్పాటు చేయండి అంటోంది" సువర్ణ.

కానీ నాకా మాటలు వినబడంలేదు.

సువర్ణని గొంతుపిసికి చంపేయాలని వుంది

కానీ...కానీ ఈ విషయాన్ని ఎవరికీ చెప్పుకోను. చెప్పి అడ్డగాడిదని అవనా?

"ఛీ!" అన్నాను.

సువర్ణ కోపగించుకోలేదు నవ్వుతూ ఫైలులోకి తల దూర్చింది.

ఎర్రబడ్డ కళ్ళతో బయటకి వచ్చాను

"సువర్ణ"

ఆ పేరు ఆమెకి తగదు అనుకున్నాను. నేనేం చెయ్యగలను, పిరికివాడిని. ఆఫీసర్ల అందచందాలు ఆమెకి వున్నాయి.

నరసరాజు ఎదురొచ్చాడు.

"ఏం గురూ, నానమ్మగారికి డబ్బు పంపించావా?"

నాకెందుకో వాడి మొహం చూస్తే వాడికి విషయమంతా తెలిసినట్టుగా అనిపించింది.

గిల్టీగా తలొంచుకున్నాను. *



## వెరైటీ

"వైవిధ్యంగం మాట ఒకటి చెప్తానన్నావు చెప్పు జయా?" అడిగాడు రమేష్.

"మరేం లేదు, మనం అందరిలా కాకుండా పెళ్ళి చేసుకున్నాకే ప్రేమించుకుందాం" అంది జయ.

-ఎల్. పి చంద్ర (ధర్మవరం)


# మూలవ్యాధివల్ల వచ్చే మొలలు ఆపరేషన్ లేకుండా ముడుచుకుపోయేలా చేసేందుకు ఔషధం




## ప్రెపరేషన్ హెచ్ మలాము

నిముషాల్లో దురద, బాధ పోగొట్టుకోండి

ప్రెపరేషన్ హెచ్తో నిజానికి ఆపరేషన్ లేకుండానే ఆ జాలాకు మొలలు ముడుచుకు పోతాయి. మరీ ఉధృతమైన స్థితిలో వుంటే తప్ప, మూలవ్యాధి ముదిరి పోయినప్పటికీ, ఆ దెబ్బతిన్న కండరాలు తొందరగా నయమై, మొలలు, దురద, వీటినుంచి ఉపశమనం కలుగుతుంది. ప్రెపరేషన్ హెచ్, బారుదు వేసి, మంటను తగ్గించడంతోబాటే, ఎక్కువ బాధలేకుండా విరోచనము అయ్యేలా చేస్తుంది.

అప్లికేటర్తో సహా 50 గ్రాము 30 గ్రాము మరియు 15 గ్రాము ట్యూబులలో అన్ని మందుల షాపుల్లోనూ దొరుకుతుంది.

*Regd. User of TM: Geoffrey Manners & Co. Ltd.

254 PH-82-TL